క్లుప్తంగా

సత్యసాయి ఆశీస్సులు అందరిపై ఉండాలి



ఆర్.జె.రత్నాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు

పుట్టపర్తి రూరల్: నూతన సంవత్సర శుభాకాంక్షలుతో సమస్త మానవాళిపై సత్యసాయి బాబా ఆశీస్సులు ఉండాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ అభిలషించారు. బుధవారం పుట్టపర్తికి చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, స్థానికులు, సాయి భక్తులు ఆయన నివాసానికి వెళ్లి పూలమాలలు, బొకేలు, కేకులు, మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రత్నాకర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జరిగే సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా యావత్ ప్రపంచంలోని సాయి భక్తులు సుఖ సంతోషాలు, అష్టయిశ్వర్యాలతో తులతూగాలని, ఆ మహనీయుని ఆశీస్సులు మెండుగా అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

బీసీ సెల్ అధ్యక్షులకు సన్మానం



బీసీ సెల్ అధ్యక్షుడు నారాయణను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో పలువురికి స్థానం లభించింది. అందులో భాగంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షునిగా కొత్తచెరువుకు చెందిన నారాయణ నియమితులయ్యారు. కొత్తచెరువులోని నివాసం వద్ద నారాయణను పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాల, శాలువాలతో సత్కరించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో కాపునాడు జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ సూరి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, పాదయాత్ర శంకర్, ఎల్లప్ప, వెంకటరాముడు, పెయింటర్ కేశవ, రఫీ, రమణారెడ్డి, ఆయబ్‌ఖాన్, రాము, హరినాథ్ పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



ఎస్టీయూ డైరీలను ఆవిష్కరిస్తున్న ఆర్‌జే రత్నాకర్

పుట్టపర్తి అర్బన్: ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం ఆర్‌జే రత్నాకర్ స్వగృహంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, కార్యదర్శి సంపత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, శివయ్య, నాగరాజు, విజయ్, మోతీలాల్, శ్రీనివాసులు, చిన్నా నాయక్, వెంకటరమణ నాయక్ తదితరులు ఉన్నారు. అలాగే ఎస్టీయూ క్యాలెండర్లు, పదో తరగతి విద్యార్థుల కోసం తయారు చేయించిన స్టడీ మెటీరియల్‌ను డీఈఓ కిష్టప్ప తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడు జవహర్, ఉపాధ్యక్షుడు లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి తోడ్పడతా



రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పుట్టపర్తి: బుక్కపట్నంలో నిర్మిస్తున్న వాల్మీకి రామాలయం అభివృద్ధికి తనవంతు తోడ్పాటు నందిస్తానని మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బుక్కపట్నంలోని వాల్మీకులు రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డిని సన్మానించారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని, భక్తిభావాన్ని కలిగి ఉండటం ద్వారా మంచి సమాజాన్ని తయారు చేసుకోవచ్చన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల సన్మానం

మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షునిగా రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి నియమితులడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం భాస్కర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాగలక్ష్మి కత్తి నాగరాజు, పూలకుంట్ల నాగభూషణ, తిరుమల దేవరపల్లి రామకృష్ణ, మహమ్మద్ రఫి, ఖదీర్, అమీర్, పతంజలి నీలోరి ఈశ్వర్, జానీ, మాల్యవంతం మారుతీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కోతలే.. కోతలు!



మామిళ్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్

- అనధికార విద్యుత్ కోతలతో ఇక్కట్లు
- ఆందోళనలో అన్నదాతలు
- విద్యుత్ సబ్ స్టేషన్లలో సమస్యలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



విద్యుత్ కోతలు నివారించాలని మామిళ్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న రైతులు (ఫైల్)

కనగానపల్లి: వేసవికాలం ప్రారంభం కాకనే గ్రామాల్లో కరెంట్ కోతలు మొదలయ్యాయి. గ్రామాల్లో పగటి పూటతో పాటు రాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంటోంది. రైతులతో పాటు గృహ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటిలో మామిళ్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ అనధికార కోతలు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో మూడు ఫీడర్ల కింద సుమారు 15 గ్రామాలు ఉన్నాయి. జాతీయ రహదారి పక్కన కొన్ని పరిశ్రమలు కూడా ఉన్నాయి. ఈ విద్యుత్ కోతల వల్ల రబీలో బోరుబావుల కింద పంటలు సాగు చేసిన రైతులు, పరిశ్రమల యజమానులు అవస్థలు పడుతున్నారు. విద్యుత్ కోతలను నివారించాలని కోరుతూ ఇటీవల చుట్టు పక్కల గ్రామాల్లోని రైతులు, ప్రజలు పలుమార్లు సబ్‌స్టేషన్ వద్దకు వచ్చి ధర్నా కూడా నిర్వహించారు.

మామిళ్లపల్లిలో సబ్ స్టేషన్‌లో అధికరం..

మామిళ్లపల్లిలో ఉన్న 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు చెపుతున్నారు. ఈ సబ్‌స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు ఫీడర్ల సిప్పు బ్రేకర్లు సరిగా పని చేయడం లేదు. దీంతో 24 గంటల విద్యుత్ సర్వీసులు ఉన్న వారితో పాటు గృహ వినియోగదారులకు కూడా విద్యుత్ కోతలు వస్తున్నాయి. ఇక సబ్‌స్టేషన్ కింద ఉన్న కుణుతురు ఫీడర్ కింద గ్రామాలు ఎక్కువగా ఉండటంతో విద్యుత్ ఓవర్ లోడుతో సమస్యలు తలెత్తున్నాయని స్థానిక గ్రామాల రైతులు, సిబ్బంది చెబుతున్నారు. సబ్‌స్టేషన్ పరిధిలో చాలాచోట్ల విద్యుత్‌లైన్లు పాడై మరమ్మతులకు గురతుండటంతో సిబ్బంది ప్రతిసారి ఎల్‌సీలు తీసుకుటున్నారు. దీనివల్ల పరిశ్రమలతో పాటు గృహ వినియోగదారులకు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.

గ్రామాల్లో సిబ్బంది కొరత

మండలంలోని విద్యుత్‌శాఖ కింద పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది కొరత ఎక్కువగా ఉంది. ముఖ్యంగా గత సంవత్సర కాలం నుంచి మండలానికి విద్యుత్‌శాఖ ఏఈ కూడా లేకపోవటంతో చెన్నేకొత్తపల్లి మండలం ఏఈని ఇక్కడ ఇన్‌చార్జ్‌గా పెట్టారు. ఇక మండలంలో ఒక ఎల్‌ఐ మాత్రమే ఉండటంతో పాటు చాలాచోట్ల లైన్ మెన్లు, హెల్పర్లు లేరు. మామిళ్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 15 గ్రామాలకు కలపి ఇద్దరు జేఎల్‌ఎంలు, ఒక పోల్‌వర్కర్ మాత్రమే ఉన్నారు. దీంతో విద్యుత్‌లైన్లలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించేవారు లేక గంటల కొద్ది విద్యుత్ కోతలు విధిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

24 గంటల సరఫరాలో కోతలు

రైస్‌మిల్ నిర్వహణ కోసం ప్రభుత్వానికి రూ.లక్షల చెల్లించి 24 గంటల విద్యుత్ సరఫరా తీసుకొన్నాం. కాని రోజుకు నాలుగైదు మార్లు కరెంట్ కోతలు వస్తుండటంతో సీజన్‌లో రైస్‌మిల్ నిర్వహణ కష్టంగా ఉంది. ప్రతి నెలా మాలాంటి పరిశ్రమల వారితో రూ. వేలకు వేలు కరెంట్ బిల్లులు కటించుకొంటున్నారు. కాని స్థానిక సబ్‌స్టేషన్‌లో ఫీడర్ బ్రేకర్లు సరిగా ఏర్పాటు చేయకుండా కరెంట్‌కోతలు విధిస్తున్నారు. దీనివల్ల పరిశ్రమలు నడపటం చాలా నష్టం మారుతోంది. కావున అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలి. – కె.రామలింగారెడ్డి, వెంకటేశ్వర రైస్‌మిల్ యజమాని, మామిళ్లపల్లి

పంటల సాగుకు ఇబ్బంది

విద్యుత్ కోతలతో రబీలో పంటల సాగు ఇబ్బందిగా మారింది. మామిళ్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని చంద్రాశ్చర్ల ఫీడర్ కింద విద్యుత్‌లైన్లు కూడా సరిగా లేవు. దీంతో ప్రతిసారి లైన్లు కట్ అవుతున్నాయి. విద్యుత్ సిబ్బంది కొరతతో తిరిగి వాటిని మరమ్మత్తు చేయటానికి చాలా సమయం పడుతోంది. అధికారులు సిబ్బందిని నియమించి విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి. – నారాయణ, రైతు, చంద్రాచ్చర్ల గ్రామం

సమస్యలు పరిష్కరిస్తాం

స్థానిక సబ్‌స్టేషన్లలో ఉన్న కొన్ని సమస్యల వల్ల గ్రామాల్లో విద్యుత్ కోతలు వస్తున్నాయి. వీటితో పాటు కనగానపల్లి మండలంలో విద్యుత్ సిబ్బంది కొరత కూడా ఉంది. వీటిపై ఉన్నతాధికారులకు నివేదించి విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం – లక్ష్మీనారాయణ, విద్యుత్‌శాఖ ఏడీ, చెన్నేకొత్తపల్లి సబ్ డివిజన్

పుట్టపర్తిలో ట్రాఫిక్ అస్తవ్యస్తం



మందిరం గేటు వద్ద ట్రాఫిక్



ఉత్తర ద్వారం వద్ద ట్రాఫిక్‌లో వాహనాలు, భక్తులు

పుట్టపర్తి అర్బన్: జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ట్రాఫిక్ కష్టాలు పెరిగిపోతున్నాయి. సత్యసాయి మహాసమాధి దర్శన సమయంలో భక్తులతో పాటు ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు ఒకే మార్గం గుండా వస్తూ వెళ్తుంటాయి. ముఖ్యంగా మందిరం ప్రధాన ద్వారం, ఉత్తర ద్వారం, ఆర్టీసీ బస్టాండు వద్ద అధికమయ్యాయంటున్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయాలను నివారించాలని భక్తులు, పట్టణ వాసులు కోరుతున్నారు. ఆర్టీసీ బస్టాండు నుంచి గోపురం మీదుగా ఎస్‌బీఐ వరకు వెళ్లాలంటే అర గంట పడుతుందని వాహనచోదకులు పేర్కొంటున్నారు.

ఘనంగా అయప్పస్వామి రథోత్సవం

అగళి: మండల కేంద్రంలో బుధవారం అయప్పస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగించగా భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకున్నారు. అయ్యప్ప నామస్మరణతో ప్రధాన వీధులు మార్మోగాయి.



రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కల్లు దుకాణాలపై దాడులు

పరిగి: మండల కేంద్రం పరిగిలో బుధవారం ఎక్సైజ్‌శాఖ అధికారులు కల్లు దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పలు దుకాణాలను పరిశీలించిన అనంతరం శాంపిళ్లను సేకరించారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు నిర్వహించిన దాడులతో కల్లు దుకాణదారులు పరారయ్యారని తెలిసింది. ఈ విషయంపై హిందూపురం ఎక్సైజ్‌శాఖ సీఐ లక్ష్మీదుర్గయ్యతో వివరణ కోరేందుకు 'సాక్షి' ప్రయత్నించగా ఆయన ఫోన్‌లైన్‌లోకి అందుబాటు రాలేదు.

న్యూ ఇయర్ జోష్



ధర్మవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో న్యూ ఇయర్ సంబరాలు



మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బత్తలపల్లి మండల నాయకులు

ధర్మవరం/ బత్తలపల్లి/ తాడిమర్రి: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్‌రెడ్డి కేక్‌కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు జేసీబీ రమణ, కడప రంగస్వామి, బ్రహ్మా, వార్డు ఇన్‌చార్జ్‌లు గడ్డం కుళ్లాయప్ప, షేక్‌చాంద్‌బాషా, కత్తెపెద్దన్న, కేశగాళ్ల క్రిష్ట, మట్టిద్దుల కేశవరెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు బడన్నపల్లి నర్సింహులు, అజంతా కృష్ణ, దేవరకొండ రమేష్, చౌడప్ప, సల్లప్ప, వైఎస్సార్ అనుబంధ విభాగాల నాయకులు పురుషోత్తం, అమర్‌నాథ్‌రెడ్డి, చింతకాయల నరేష్, జింకా కంబగిరి, కొండ్రెడ్డి రమణారెడ్డి, చింతా భాస్కర్‌రెడ్డి, ఎస్సీ , చెన్నంపల్లి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

– బత్తలపల్లి/ తాడిమర్రి మండలాల్లో న్యూ ఇయర్ వేడుకలు అంబరమంటాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు కిందిస్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు శుభాకాంక్షలు తెలపడానికి వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో పాటు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఉప సర్పంచు బండి నాగభూషణ, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, నాయకులు ఈడిగ కాశప్ప, సంద్ర రామకృష్ణ, వెంకటరాముడు, వ్యాపారం పెద్దప్ప, అక్కిం ముసలప్ప, మల్లాగుండ్ల శ్రీనివాసులు, లింగమయ్య, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ఆంగ్ల సంవత్సరాది వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. యువకులు, చిన్నారులు అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా సందడి చేశారు. రాత్రి 12 గంటలకు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికారు. 2025 నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మండల వ్యాప్తంగా పలువురు కేక్‌లను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మండలంలో ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చెన్నేకొత్తపల్లి ఎస్‌ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలోని పోలీసులు బందోస్తు నిర్వహించారు. మరికొందరు బుధవారం ఉదయం కేక్ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మండలంలో పలు గ్రామాల నాయకులు, అభిమానులు కలిశారు. నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.

రక్షిత నీరు కరువు

- ట్యాంకుల శుభ్రత గాలికి
- వ్యాధుల బారిన ప్రజలు



తాళ్లకాల్వ గ్రామంలో నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంకు

గాండ్లపెంట: గ్రామీణ ప్రాంత ప్రజలకు రక్షిత నీరు కరువైంది. నీరు నిల్వ చేసే ట్యాంకుల శుభ్రతను అధికారులు విస్మరించారు. నెలల తరబడి పట్టించుకోకపోవడంతో నీరు కలుషితమవుతోంది. మండల వ్యాప్తంగా ఓహెచ్‌ఆర్ ట్యాంకులు –14, జీఎల్‌ఎస్‌ఆర్ ట్యాంకులు– 15 ఉన్నాయి. ప్రతి 15 రోజులకు ఒకసారి ట్యాంకులు శుభ్రపరచాల్సి ఉన్నా ఎవ్వరూ దీని గురించి పట్టించుకోవడం లేదు. రక్షిత నీరు కాస్తా అపరిశుభ్రంగా మారిపోతోంది. ఈ నీరు తాగలేని పరిస్థితి. దీంతో ప్రజలు స్నానాలు, వాడుక అవసరాల కోసం నీటిని వాడుతున్నారు. అపరిశుభ్రంగా వచ్చే నీటితో స్నానం చేయడంతో పిల్లలకు శరీరం, చేతులపై దద్దుర్లు వస్తున్నాయి. చర్మ సంబంధిత వ్యాధులతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

ఆ నీరు వాడితే రోగాలే



గ్రామంలోని ఈఎస్ఎల్ఆర్ నీటి ట్యాంకు చాలా రోజులుగా శుభ్రం చేయలేదు. ఈ నీటిని వాడుతుంటే పిల్లలకు శరీరం, చేతులపై దద్దుర్లు వస్తున్నాయి. విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసిన నీటితోనే పిల్లలకు స్నానాలు చేయిస్తున్నాం. – సుభాషిణి, మునగలవారిపల్లి

శుభ్రం చేయిస్తాం

గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులను 15 రోజులకోమారు పంచాయతీల ఆధ్వర్యంలో శుభ్రం చేయాల్సి ఉంది. మూడు నెలల క్రితం క్లీనింగ్ చేయించాం. కొన్ని చోట్ల నీరు ట్యాంకు పైకి ఎక్కకపోవడంతో నేరుగా కొళాయిలకే సరఫరా చేస్తున్నాం. అన్ని ట్యాంకులనూ శుభ్రం చేయిస్తాం. – కిరణ్‌కుమార్‌రెడ్డి, జేఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్, గాండ్లపెంట

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



విశేష పూజలందుకుంటున్న పోట్లమర్రి ఆంజనేయస్వామి

బత్తలపల్లి/తాడిమర్రి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయమే స్నానాలు చేసి భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులను దర్శించారు. బత్తలపల్లిలోని శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వరుని, శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త సంవత్సరంలో అంతా శుభాలు జరగాలని ఆకాంక్షించారు. పోట్లమర్రి ఆంజనేయస్వామి, శివాలయం, ముష్టూరు శివాలయం, ఆంజనేయస్వామి, గంటాపురం అప్పస్వామి, కాటికోటేశ్వరుని క్షేత్రం, సంఘమేశ్వర క్షేత్రం, దంపెట్ల చెన్నకేశవాలయం, డి.చెర్లోపల్లి సిద్ధేశ్వరాలయం, జ్వాలాపురం లక్ష్మినరసింహ దేవాలయం, రామాపురం, మాల్యవంతం వీరనారాయణస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బత్తలపల్లి, రామాపురంలోని షిర్డీసాయి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు అందజేశారు.

- తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి సమీపంలోని కాటికోటేశ్వర క్షేత్రం, స్థానిక పురాతన శివాలయం, లక్ష్మీచకెన్నకేశవస్వామి ఆలయం, పెద్దమ్మ తల్లి ఆలయం, పెద్దకోట్ల చౌడేశ్వరి ఆలయం, చిల్లొండయ్యపల్లి, కునుకుంట్ల గ్రామాల్లోని శివాలయాలు, ఏకపాదంపల్లి, నార్శింపల్లి, నిడిగల్లు గ్రామాల్లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

తాడిమర్రి: ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకట రంగారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు జరగనున్న సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధర్మవరం రూరల్: పట్టణంలోని చెన్నకేశవపురానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త అరుణ భర్త ధనుంజయ(40) మంగళవారం రాత్రి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీఐటీయు నాయకులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జేవీ రమణ, కోకన్వీనర్ అయూబ్‌ఖాన్, ఎల్.ఆదినారాయణ, ఫాతిమా, చింతమ్మ, మున్ని, లక్ష్మీనరసమ్మ, వెంకటలక్ష్మి, రహమత్, కమల, ఆశాబీ, కల్పవల్లి, తులసి, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుట్టపర్తి అర్బన్: వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తయారు చేయించిన నూతన సంవత్సర క్యాలెండర్లను కొత్తచెరువు పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. మండలంలోని ప్రతి కుటుంబానికీ క్యాలెండర్లను అందజేయనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. మాజీ సర్పంచ్ శ్యాం సుందర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా నాయకులు వడ్డే నారాయణ, నాయకులు దాల్‌మిల్ సూరి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాదయాత్ర వాల్మీకి శంకర్, వైస్ ఎంపీపీ సరళ, ఎంపీటీసీలు రఫీ, రమణారెడ్డి, నాయకులు ఆవుల అశోక్, హరినాథ్‌రెడ్డి, వెంకటరాముడు, ఎల్లప్ప, కేశవ, బాబు, ప్రభావతి, అయూబ్‌ఖాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత ధ్యాన జ్ఞాన సప్తాహం

ధర్మవరం రూరల్: పట్టణంలోని లోనికోటలోని రామాలయం వద్దనున్న ఆత్మ ధర్మ పిరమిడ్ ధ్యాన మందిరంలో బుధవారం భగవద్గీత ధ్యాన జ్ఞాన సప్తాహం కార్యక్రమం ప్రారంభమైంది. ఏడో తేదీ వరకు రోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7.30 నిమిషాల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పిరమిడ్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మర్షి దేవరపల్లి గోపాల్‌రెడ్డిచే సప్తాహం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పిరమిడ్ అభ్యాసకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కదిరి డివిజన్ కన్వీనర్‌గా శ్రీరామ్‌నాయక్



శ్రీరామ్‌నాయక్

కదిరి అర్బన్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కదిరి డివిజన్ కన్వీనర్‌గా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్‌అసిస్టెంట్ శ్రీరామ్ నాయక్‌ను ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం డైరీని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఘనంగా విజయ్ దివస్



అంబేడ్కర్ కూడలిలో విజయ్ దివస్ నిర్వహిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో బహుజన ప్రజా పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం విజయ్ దివస్ నిర్వహించారు. భీమా కోరేగావ్, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం భీమా కోరేగావ్ విశిష్టతను అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో హరిప్రసాద్, ఇర్ఫాన్, సాయి శీనా, సంపంగి గోవర్దన్, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు



ధర్మవరం రూరల్: పట్టణంలోని గాంధీనగర్ చౌడేశ్వరీదేవి అమ్మవారికి ధనుర్మాస, నూతన సంవత్సరం పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

నేడు పూలకుంటపల్లిలో రెవెన్యూ సదస్సు

అమడగూరు: పూలకుంటపల్లిలో గురువారం రెవెన్యూ గ్రామసదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రామనాథరెడ్డి తెలిపారు. గ్రామ సచివాలయంలో నిర్వహించే సదస్సులో భూ సమస్యలు ఉన్న రైతులు అర్జీలు అందజేయవచ్చని సూచించారు.